

## చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ప్రజా ప్రతినిధులు

మెదక్ తూప్రాన్ (వాయిస్ టుడే ప్రతినిధి) మెదక్ జిల్లా తూప్రాన్ లో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మెదక్ జిల్లా బిసి సంక్షేమ సంఘం నాయకులు తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తూప్రాన్ మండల ఆర్ఎంపి ,& పి.ఎం.పి ల అసోసియేషన్ అధ్యక్షుడు అప్సర్, బిఆర్ఎస్ సీనియర్ ఉద్యమ నాయకులు మన్నే శ్రీనివాస్ రావు, నాయకులు కుమ్మరి రమేష్ , నర్సాపూర్ చౌరస్తా లోని శివాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.శివాజీ దేశానికీ చేసిన సేవలను కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ మైనార్టీ నాయకులు డాక్టర్ అప్సర్, నాయకులు భాగ్యరాజ్, మెదక్ జిల్లా బిసి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు చిన్నలింగ్ మల్లికార్జున్ గౌడ్ మాట్లాడుతూ భారతదేశానికి హిందూ సామ్రాజ్యానికి మహారాజు చత్రపతి శివాజీ వీరుడు ధీరుడు ధైర్యవంతుడు అని ఈ సందర్భంగా యువత చత్రపతి శివాజీ ని ఆదర్శంగా తీసుకోవాలని భారతదేశానికి మరియు హిందువుల ఆరాధ్య దైవం చత్రపతి శివాజీ అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో నాయకులు మన్నె శ్రీనివాసరావు, కుమ్మరి రమేష్, మెదక్ జిల్లా బి సి సంఘము ఉపాధ్యక్షులు చిన్నలింగ్ మల్లిఖార్జున్ గౌడ్, లంబాడి ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు రాథోడ్ జయపాల్, బాయికాడి ఆంజనేయులు, 12వ వార్డు అధ్యక్షులు గంగాధర్ వెంకటేష్, యాదవ్ మహా సభ నాయకులు బండ నాగరాజు యాదవ్, బోల్లబోయిన మహేష్ యాదవ్, శ్రీనివాస్ వెంకటొల్ల శివకృష్ణ గౌడ్, నరేష్, గడ్డం వెంకటేష్, గొల్లపల్లి నరేష్ రెడ్డి, శ్రీనివాస్ స్వామి పాల్గొన్నారు.

## ప్రజావాణి ఉత్తదెనా....?

**కామారెడ్డి జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 65 ఫిర్యాదులు..**

**కలెక్టర్ లేకుంటే ప్రజావాణి కి రావడం ఇష్టపడని జిల్లా ప్రజలు...**
**సుదూరం నుండి వచ్చి కలెక్టర్ లేడనే ఉద్దేశంతో వెళ్లిపోయిన బాధితులు...**

**ప్రజావాణికి దరఖాస్తు చేసిన పరిష్కారం కానీ వైనం**



కామారెడ్డి బ్యూరో ఫిబ్రవరి 19 వాయిస్ టుడే: కామారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి కలెక్టర్ ఉంటేనే పరిష్కారం అవుతుందని ప్రజలకు నమ్మకం కలిగింది. కలెక్టర్ లేకుంటే సుదూరం నుండి వచ్చిన బాధితులు తిరిగి వెళ్ళిపోయిన వైనం గతంలో జరిగింది. జెసి స్వయంగా ఫిర్యాదులను స్వీకరించిన నమ్మకం లేకుండా పోయింది. ఫిర్యాదులు సైతం పరిష్కారం కాకపోవడంతో ప్రజలకు జిల్లా యంత్రాంగపై అపా నమ్మకం చోటు చేసుకుంది. దానికి తోడుగా శాఖలపై ఫిర్యాదు చేస్తే క్షేత్ర స్థాయి అధికారులు బాధితులపై ఏదో రకంగా ఇబ్బందుల గురిచేస్తూ నాపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తావ అని క్షేత్రస్థాయిలో ఇబ్బందుల గురిచేస్తున్నారు. సమస్య పరిష్కారం కాకపోగా, సమస్య పెరగడంతో ముందు నుయ్యి వెనుక గొయ్యి గా బీదల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. జిల్లా కార్యాలయం లొ పిర్యాదు చేసావు కదా, అక్కడే తెలుసుకో అంటూ జిల్లాలోని డివిజన్, మండలం, గ్రామం క్షేత్ర స్థాయిలో ప్రజావాణిలో అధికారులకు జిల్లా నుండి వచ్చిన ఫైల్ ను పట్టించుకోకుండా మూలన పడేస్తున్న వైనం జిల్లాలోని 25 మండలాలు,526 గ్రామ పంచాయతీలలో ఏదో ఒక మూలన బాధితులను అధికారులు, అనధికారులు ఇబ్బందులకు గురిచేస్తూ, కలెక్టర్ ఆదేశాలు ధిక్కరిస్తూ కలెక్టర్ ను అవమానపాలు చేస్తున్నారు. ప్రజావాణికి కలెక్టర్ లేకుంటే ఉత్తదేన అంటూ నిరక్షరాశులు సైతం నిట్టురుస్తున్న వైనం జిల్లాలో నెలకొంది. కలెక్టర్ ఇప్పటికైనా స్పందించి బీదల సాధక, బాధకాలను పరిష్కరించి ఆదుకోవాల్సిన బాధ్యత ఆయనపై ఎంతైనా ఉంది.

## ఘనంగా కామారెడ్డి జిల్లాలో హిందూ హృదయ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



కామారెడ్డి బ్యూరో ఫిబ్రవరి 19 వాయిస్ టుడే: ఘనంగా కామారెడ్డి జిల్లాలో హిందూ హృదయ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు నిర్వహించారు. జిల్లాలో పార్టీలకు అతీతంగా కామారెడ్డి జిల్లాలో చత్ర హైందవ జాతి రక్షణే ధ్యేయంగా విధర్మీయుల గుండెల్లో నిద్రించిన ధీరుడు, ధర్మ రక్షణే ధ్యానంగా తపించిన ధర్మవీరుడు.., హిందూ హృదయ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని శిశుమందిర్ వద్ద గల శివాజీ మహారాజ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

# 22న ఢిల్లీకి కేసీఆర్?

**బీజేపీతో పొత్తు వార్తల నేపథ్యంలో దేశ రాజధాని పర్యటనపై ఆసక్తి**

**లోక్‌సభ ఎన్నికల సన్నద్ధతలో బీఆర్ఎస్ అధినేత బిజీబిజీ**

**విపక్షాల అభ్యర్థులు ఖరారైన తర్వాతే పార్టీ జాబితా**

**విడుదల చేయాలని నిర్ణయం**



హైదరాబాద్: భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఈ నెల 22న ఢిల్లీ పర్యటనకు వెళ్లే అవకాశమున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత తొలిసారిగా ఢిల్లీ పర్యటనకు వెళ్తున్న కేసీఆర్ పర్యటనకు సంబంధించిన పూర్తి షెడ్యూలుపై ఒకటి రెండు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశముంది. అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాష్ట్ర రాజకీయాల్లో నెలకొన్న పరిస్థితులు, వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీతో బీఆర్ఎస్ పొత్తు కుదుర్చుకుంటుందనే వార్తల నేపథ్యంలో కేసీఆర్ టూర్‌కు ప్రాధాన్యత ఏర్పడింది. లోక్‌సభ ఎన్నికల్లో పొత్తుకు అవకాశం లేదని అటు బీజేపీ, ఇటు బీఆర్ఎస్ పార్టీల నేతలు తెగేసి చెప్తున్నా.. ఆ వాదనలు, వార్తలు వస్తూనే ఉన్నాయి. కాగా కేసీఆర్ ఢిల్లీ పర్యటనలో పార్టీ ఎంపీలతో పాటు కొందరు కీలక నేతలు కూడా ఉంటారని బీఆర్ఎస్ వర్గాలు వెల్లడించాయి. అసెంబ్లీ ఎన్నికల తరహాలో కాకుండా లోక్‌సభ షెడ్యూలు విడుదల తర్వాతే పార్టీ అభ్యర్థులను ఖరారు చేసే యోచనలో కేసీఆర్ ఉన్నట్లు సమాచారం. అసెంబ్లీ ఎన్నికల్లో ముందస్తుగా అభ్యర్థులను ప్రకటించడంతో జరిగిన నష్టాన్ని దృష్టిలో పెట్టుకుని విపక్ష పార్టీల అభ్యర్థులు ఖరారైన తర్వాతే బీఆర్ఎస్ అభ్యర్థులతో కూడిన జాబితాను విడుదల చేయాలని కేసీఆర్ భావిస్తున్నారు. విదేశీ పర్యటనలో ఉన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు బుధవారం తిరిగి హైదరాబాద్‌కు చేరుకోనున్నారు. లోక్‌సభ ఎన్నికల షెడ్యూలు మరో వారం పది రోజుల్లో వెలువడుతుందనే ఊహాగానాల నేపథ్యంలో కేసీఆర్ ఢిల్లీ పర్యటన నుంచి తిరిగి వచ్చిన తర్వాత లోక్‌సభ ఎన్నికల సన్నద్ధతను మరింత వేగవంతం చేసే అవకాశముంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత పార్లమెంటు, అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా బీఆర్ఎస్ పార్టీ సమీక్ష, సన్నద్ధత సమావేశాలను నిర్వహించింది. ఈ సమావేశాల్లో వచ్చిన ఫీడ్‌బ్యాక్ ఆధారంగా ఎన్నికలకు సంబంధించి తదుపరి కార్యాచరణపై పార్టీ నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం చేస్తారు. ఈ మేరకు త్వరలో తెలంగాణ భవన్‌లో పార్టీ ముఖ్య నేతలతో కేసీఆర్ సమావేశమవుతారు.



# ఆర్టీసీ బస్సులు హౌస్‌ఫుల్

- మేడారం జాతరకు 4,479 బస్సుల కేటాయింపు
- ఇప్పటికే కొన్ని బస్సులు నిర్దిష్ట ప్రాంతాలకు తరలింపు
- సోమవారం బస్‌స్టేషన్లు, బస్సులు కిటకిట
- సోమవారం రద్దీకి తోడు బస్సుల తరలింపు ఫలితం

హైదరాబాద్: మేడారం జాతరకు భారీ సంఖ్యలో ఆర్టీసీ బస్సులు వినియోగించనుండటంతో సాధారణ ప్రయాణికులపై తీవ్ర ప్రభావం పడనుంది. ఈసారి జాతరకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు వస్తారని ప్రభుత్వం అంచనా వేస్తోంది. దీంతో భారీ సంఖ్యలో బస్సులను సమకూర్చింది. 4,479 ఆర్టీసీ బస్సులతో పాటు పాఠశాల, కళాశాల బస్సుల్లాంటి ప్రైవేటు వాహనాలు మరో 1,500 వరకు ఏర్పాటు చేసింది. ఇలా సుమారు 6 వేల బస్సులు ఐదు రోజుల పాటు మేడారం భక్తుల సేవలో ఉండనున్నాయి. ఇప్పటికే కొన్ని బస్సులు నిర్దిష్ట ప్రాంతాలకు తరలిపోవడంతో బస్‌స్టేషన్లు కిటకిటలాడుతున్నాయి. ఇక ఒకేసారి పెద్ద సంఖ్యలో బస్సులు అందుబాటులో లేకపోతే సాధారణ ప్రయాణికుల తిప్పలు మరింత తీవ్రమయ్యే అవకాశం కన్పిస్తోంది. ప్రయాణికులు ప్రత్యామ్నాయం చూసుకోవాలని ప్రభుత్వం సూచించడం గమనార్హం.

**'మహాలక్ష్మి'తో పెరిగిన ప్రయాణికుల సంఖ్య**

ప్రస్తుతం మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత ప్రయాణ వసతి అందుబాటులో ఉండటంతో ఆర్టీసీ బస్సుల్లో ఇప్పటికే మహిళల సంఖ్య భారీగా పెరిగిన విషయం తెలిసిందే. గతంలో ఆటోలు లాంటి ప్రైవేటు వాహనాల్లో వెళ్లేవారిలో 90 శాతం మంది బస్సుల వైపు మళ్లారు. దీంతో ఆర్టీసీ బస్సుల్లో మహిళా ప్రయాణికుల సంఖ్య రోజుకు 30 లక్షల మేర ఉంటోంది. ఫలితంగా బస్సులన్నీ కిటకిటలాడుతున్నాయి. ఇలాంటి సమయంలో ఒకేసారి ఇన్ని బస్సులు అందుబాటులో లేకుండాపోతే పరిస్థితి గందరగోళంగా మారుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. రాష్ట్రంలోని 51 కేంద్రాల నుంచి మేడారం ప్రత్యేక బస్సులు నడవాల్సి ఉంది. దీంతో విడతల వారీగా బస్సులు ఆయా కేంద్రాలకు తరలిపోతున్నాయి. సోమవారం దాదాపు 550 బస్సులు వెళ్లాయి. హైదరాబాద్ నగరం నుంచి కూడా 250 బస్సులు వెళ్లిపోయాయి. సాధారణంగా సోమవారాల్లో బస్సుల్లో రద్దీ ఎక్కువగా ఉంటుంది. స్పేర్ బస్సులు సహా అన్ని బస్సులను తిప్పినా ఆ రోజు రద్దీని తట్టుకోవటం ఇబ్బందిగా ఉంటుంది. గత సోమవారం ఏకంగా 65 లక్షల మంది ప్రయాణికులు బస్సుల్లో తిరిగారు. ఈ సోమవారం కొన్ని బస్సులు మేడారం జాతరకు వెళ్లిపోవటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వచ్చింది.

## నూతన ఏసీపీను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ మైనారిటీ నాయకులు



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 19 2024 (వాయిస్ టుడే) : బెల్లంపల్లి నూతన ఏసీపీగా బాధ్యతలు చేపట్టిన రవి కుమార్ ని కాంగ్రెస్ మైనారిటీ నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా ఏసిపి కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఏసీపీ ను కలిసిన వారిలో టీపీసీసీ మైనారిటీ సెల్ మాజీ కో ఆర్డినేటర్ అన్వర్ ఖాన్, మైనారిటీ నాయకులు యండి. వాజీర్, యండి. పాషా, యండి. ఖాదీర్, యండి. సలీం, ఫెరోజ్, ఇక్బాల్, తాజ్ ఖాన్, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 19 2024 (వాయిస్ టుడే) : బెల్లంపల్లి పట్టణంలోని ఏఎంసి ఏరియాలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని సోమవారం ఎమ్మెల్యే గడ్డం వినోద్ కార్యాలయంలోని మొదటి అంతస్తు గదులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో క్యాంప్ కార్యాలయానికి రానున్నట్లు పేర్కొన్నారు ప్రజలకు అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

## పొలాలకు దూసుకపోయిని లారీ



వాయిస్ టుడే బీ నిజామాబాదు జిల్లా: వేల్పూర్ మండలం లోని లాక్కోర శివారులో అద్దారాత్రి బ్రేకులు ఫెయిల్ అయ్యి పొలాలకు దూసుకుపోయిన లారీ... రాత్రివెల జరుగడంతో రోడ్ మీద ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. లారీ రివర్స్ తీయడం తో అక్కడున్న ట్రాన్స్ఫారమ్ మరియు స్తంభం తాకి కింద పడిపోయింది . తెల్లవారు జామున స్థానిక సిబ్బంది వచ్చి తొలగించారు , లారీ ని క్రేన్ సహాయం తో తొలగించారు స్థానిక పోలీస్లు వచ్చి విచారణ జరిపించారు.

# రిటర్నింగ్ అధికారిని ప్రాసిక్యూట్ చేయాల్సిందే!



న్యూఢిల్లీ, చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో ఎనిమిదిమంది కౌన్సిలర్ల బ్యాలెట్ పేపర్లపై 'ఎక్స్' అని రాసి, వారి ఓట్లు చెల్లకుండా చేసిన రిటర్నింగ్ అధికారి అనిల్ మాసిహ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. ఎన్నికల ప్రజాస్వామ్యంలో ఒక రిటర్నింగ్ అధికారి జోక్యం చేసుకోవడం ఘోరమైన విషయమని సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ పేర్కొన్నారు. ఎన్నికైన కౌన్సిలర్లను ఇప్పటికే కొనేస్తున్నందున మరోసారి ఎన్నిక జరపడం కంటే.. ఏ రాజకీయ పార్టీతోనూ అనుబంధం లేని మరో రిటర్నింగ్ అ?ధికారితో అవే ఓట్లను తిరిగి లెక్కించాలని ధర్మాసనం స్పష్టం చేసింది. పంజాబ్-హరియాణా హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ ఆధీనంలో ఉన్న బ్యాలెట్ పేపర్లను మంగళవారం తమ ముందు ప్రవేశపెట్టాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. వాటిని మంగళవారం పరిశీలించనున్నట్టు తెలిపింది. దీంతోపాటు కౌంటింగ్ రోజు ఏం జరిగిందో రికార్డయిన వీడియో మొత్తాన్నీ పరిశీలిస్తామని పేర్కొంది. ఆ రికార్డులన్నింటినీ సురక్షితంగా ఢిల్లీకి తీసుకొచ్చేందుకు ఒక జుడీషియల్ అధికారిని నియమించాలని పంజాబ్-హరియాణా హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది. అసలు మొత్తం ఎన్నికల క్రమంలోనే అవకతవకలుండడం వల్ల రాజకీయ పార్టీలు కౌన్సిలర్లను కొనేస్తున్నాయని జస్టిస్ చంద్రచూడ్, జస్టిస్ జేబీ పర్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ విషయాన్ని సుప్రీంకోర్టు తీవ్రంగా పరిగణించిన నేపథ్యంలో చండీగఢ్ మేయర్‌గా ఎన్నికైన బీజేపీ నేత మనోజ్ సోంకర్ సోమవారం తన పదవికి రాజీనామా చేశారు. అదే సమయంలో ఆప్ కౌన్సిలర్లు పూనం దేవి, నేహా ముసావత్, గురుచరణ్ కాలా బీజేపీలో చేరడం గమనార్హం. ఈ ముగ్గురూ సోమవారం ఢిల్లీలో బీజేపీ ప్రధాన కార్యదర్శి వినోద్‌తావడే సమక్షంలో ఆ పార్టీలో చేరారు. ఒక రిటర్నింగ్ అధికారిపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రశ్నల వర్షం కురిపించడం స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఇదే తొలిసారి. చండీగఢ్ మునిసిపాలిటీలో నామినేటెడ్ సభ్యుడైన బీజేపీ నేత అనిల్ మాసిహ్ మేయర్ ఎన్నిక కోసం జరిగిన ఓటింగ్‌లో రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించారు. కాగా, అనిల్ మాసిహ్ రాజకీయ వేదికపై లేరని, న్యాయస్థానం ముందున్నారని గుర్తుంచుకోవాలని సీజేఐ స్పష్టం చేశారు.